# పతంజలి పంతం

పతంజలి షికారు కెళ్ళొచ్చాడు. ఇవాళ షికారు చాలా బావుంది.

ఊరికే గొడవ, బీదిలో ఎక్కడ చూసినా. అందుకని చాలాదూరం నడిచి వెళ్ళాడు పతంజలి. మరీ మనుష్యుల గొడవ యెక్కువగా వుండని ఒంటరి తనాన్ని భరిస్తే అది ఇంకా బోర్‌గా ఉంటుందని పది హేన్నిమిషాల్లో గ్రహించాడు పతంజలి. ఇదేమిటిదని లేచి వెళి పోదామనుకుంటూ వుంటే వొక ముసలాయన తనవేపుగా వొచ్చి కూచుంటూనే, 'ఏం నాయనా, ఒంటరిగా వొచ్చావూ?' అని తెలిసిన వాళ్ళా పలకరించేడు. దానికి తను ఏ సమాధానమూ చెప్పక పూర్వమే ఇంకా జంట కెవ్వరూ కుదర్లేదా అని పరిహాసంగా పరామర్శించేడు. ఆశ్చర్యంలో కొట్టుకుపోతూ తను, ఇప్పుడప్పుడే నాకు జంటెందుకండీ అని సిగ్గుపడి బెట్టుసరిగా అంటే, అబద్ధాలాడకుండా అడిగిన వాటికల్లా సమాధానం చెబితే, యిదే నీకు జంట కొకరుండవలసిన వంటుకాలం అని నీ చేతే వొప్పిస్తానంటూ ఛాలెంజి చేశాడు. మరీ కొత్తవాడు దగ్గిర అబద్ధా లాడ బుద్ధెయ్యేదు...అవునా మరి. అబ్బాయ్! నీకు ఇరవై రెండేళ్ళు వెళ్ళేయంటావు; బి. యస్సీ కెమిష్ట్రి బాగా పాసయ్యేనంటావు. ఫార్మస్యూటికల్స్‌లో డిప్లొమా పరీక్షకి వెళ్ళేనంటావు. స్వయంగా బ్రతకడానికి మందులషాపు ఉంది గనక ఉద్యోగం బాధ లేదంటావు.

వేలు విడిచిన మేనమామ అడిగినంత కట్నంతో అడగనంత సౌందర్లో అమ్మాయినిచ్చి పెళ్ళి చెయ్యడానికి కష్టపడుతూ ఆత్రపడుతూ ఉన్నారంటావు. అమ్మాయంటే నీకూ యిష్టమే నంటావు. నీకే కాకుండా మీ అమ్మగారికీ అన్నగారికీ ఒదినగారికీ ముఖ్యంగా ఆ అమ్మాయికీ యీ పెళ్ళి జరగాలని ఎంతో కుతూహలంగా ఆశగా ఉందంటావు, ఇంతకంటే మంచి తరుణం ఎక్కడుంది నాయనా, అంటూ తనని ఆనందపరిచే మాట చెబుతూ, తన ఆలోచనల్ని పార్వతిమీదికి మళ్ళించేడు. దారంతా పార్వతి గురించే ఆలోచిస్తూ పతంజలి ఇల్లు చేరాడు.

'అతనుకూడా ఒచ్చేసేడత్తయ్యా, ఇద్దరికీ వడ్డించండి' అంటూ వదినగారు జానకమ్మ తియ్యటినవ్వుతో తనని పలకరించి వంటింటివేపు వెళ్ళిపోయింది. వెళుతూ, 'లెండి' అని అన్నగారికి చెప్పింది.

'ఒచ్చేవుట్రా! ఇంతరాత్రైందే!' అని ఆప్యాయత, వుత్కంఠా ప్రదర్శిస్తూ అన్నగారు లేచేడు. 'కాళ్ళు కడుక్కురా; భోంచేద్దాం — ఇవాళ షాపుకూడా వేగిరం కట్టేశాను —'

ఇవన్నీ చూడగానే ఏదో ఉందనిపించింది, పతంజలికి.

'ఏం ?'

'చిన్నమామయ్య ఉత్తరం రాసేడు. సరే నువ్వింట్లోనే ఉంటావుకదా ఈ సంగతి చెబుదామని వేగిరం ఒచ్చేశాను—ఎనిమిదం పావయింది—ఇంతకీ రావు, అంతకీ రావు!'

'చిన్నమామయ్యుత్తరం రాసేడా!' ఇంతేకద! తేలిగ్గా అనేశాడు పతంజలి. జోళ్ళు విప్పుకున్నాడు. చొక్కా కొయ్యకి తగిలించి, పైజమా తీసుకుని, ఆ ఉత్తరం ఏమిటో అడగాలని మహా అనిపించినా, అడక్కుండా పెరట్లోకి వెళ్ళిపోబోయాడు.

'ఇదుగో, చూడు!' అని జగన్నాథం అడ్డుపడి ఉత్తరం చేతులో పెట్టేడు.

'ఎందుకూ? చెప్పేవుకద!' అంటూనే ఉత్తరం అందుకొని కుతూహలం లేనట్టు మొహం పెట్టికూడా, ఆత్రంగా శ్రీకారం మొదలు చిత్తగించవలెను వరకూ పర్యవేక్షించేశాడు పతంజలి. అందులో అతనికి తెలిసిందే, కోరుకొన్నదే ఉంది! వెంటనే ఉత్తరం అన్నగారి కిచ్చేశాడు.

'వాళ్ళని నువ్వూ నిన్ను వాళ్ళూ చూసి శాన్నాళ్ళయి పోయింది. పరిక్షలు అన్నీ అయిపోయేయిగనక ఓ మాటు వెళ్ళిరా రేపు దశమీ బుధవారం — మంచిది.'

'వెళదాంలే తొందరెందుకు?!' అని కాళ్ళూ చేతులూ కడుక్కొండకి తొందరపడి వెళ్ళిపోయేడు పతంజలి.

'పాపం చినమామ తొందరే పెట్టలేదు. అగమన్నన్నాళ్ళూ, యమయాతనగా ఆగేడు..' అంటూ జగన్నాథం వంటింట్లో కెళ్ళేడు.

'ఏమంటాడు?–' అంది తల్లి.

'ఆఁ, ఏముందీ, తొందరెందుకు, వెళతాన్లే అంటాడు.'

భోజనాలదగ్గిర పతంజలిని మళ్ళీ ఎదుర్కొన్నారు.

'చూసేవా మామయ్య రాసిన ఉత్తరం?' అంది తల్లి.

'ఆఁ చూడ్డానికేముంది మహా! ఇక్కడంతా బావున్నాం మీరంతా బావున్నా రనుకుంటాను. ఓసారి అల్లుణ్ణి పంపూ అని– ఏమైనా నాకు నచ్చలేదనుమా, మామయ్య పరస! అదికి ముందు అల్లుడూ గిల్లుడూ అంటూ ఉత్తరాల్లోకూడా రాయడం!'

'బాగుంది రా నువ్వన్నమాట! ఎప్పటికేనా వాళ్ళ అల్లుడివి కాకపోతావా అని స్వతంత్రంగా అభిమానంగా అనుకుంటే అదీ ఏం తప్పేనా?' అన్నది తల్లి.

"తప్పా, తప్పున్నరా!— మహామహా పెళ్ళయిన అల్లుళ్ళని కూడా నాయనా సుబ్బారావూ అంటే అబ్బాయీ విశ్వనాథం అని మర్యాదగా పిలుస్తున్నారు ఈ రోజుల్లో! అల్లుడా అనీ కొడకా అనీ ఏమిటి, పిలుపులు? అనాగరికంగాను!" అన్నాడు పతంజలి సీరియస్‌గా.

"అభిమానం ఎప్పుడూ బ్లంట్‌గా, అనాగరికంగానే ఉంటుం దిరా—" అన్నాడు జగన్నాథం.

"పోనీ, పెళ్ళయ్యేలోగా ఆయన్తో చెబితేసరి, మా అబ్బాయికి పేరుపెట్టే పిలవాలిగాని అల్లుడూ గిల్లుడూ అంటే బావుండదని!" అని జానకమ్మ పకా పకా నవ్వింది.

"ఇంతకీ బుధవారం వెళుతున్నట్టేగా, ఆ సంగతి చెప్పు. పొద్దుటే ఉత్తరంముక్క రాసిపడేస్తాడు. మళ్ళీ తెల్లారిపోతే ఒకరి కొకరు లంగరందరు!" అన్నది తల్లి.

"ఇప్పుడేం తొందరమ్మా, ఈ పెళ్ళిచూపులకి! ఈ చదువైనా కడతేరితే—"

"ఇంకా ఏం చదువురా?"

"చదువంటే చదువుకోవడమేనా?—రిజల్ట్సు రానక్కర్లే దేమిటి!—తీరా పెళ్ళయిపోయాక మళ్ళీ మళ్ళీ పరీక్షలంటే—అడిగి నట్టేవుంటుంది శోభ!"

"అడసరేలేరా—కాని రిజల్ట్సు తెలిసేవరకూ నువ్విక్కడుండి ఏం చేస్తావు!—అప్పుడే అన్నీ అయిపోయినట్లు ఏమిటి, నీ వాదన?

చాన్నాళ్ళయింది కదా, వాళ్ళనిచూసి! ఓ మారువెళ్ళి చూసిరావడానికేం!' అన్నాడు జగన్నాధం.

'అదిగదీ! — చూసొచ్చిన తరవాతకదా, ఆ పిల్లని చేసుకోసం, మానడం మీమాంస!' అన్నది జానకమ్మ.

'వాళ్ళే ఇక్కడికి రాకూడదేమిటి? మనమేం పరాయి వాళ్ళమా?' అని ఎదురుప్రశ్న వేశాడు పతంజలి.

'ఆ మాటన్నావు, బావుంది. వాళ్ళొచ్చినప్పుడు నువ్వు ఊళ్ళోలేవు. డిప్లొమా పరీక్షలైపోయి, ఊరుచేరావు: ఇంక ఇంటి పట్టునుంటావుగదా అని వాళ్ళని రమ్మనిరాస్తే నువ్వు హఠాత్తుగా స్నేహితుల్తో తిరపతిప్రయాణం పెట్టుకున్నావు!—టెలిగ్రాం యిచ్చి వాళ్ళని ఆపవలిసొచ్చింది. తిరపతినుంచొస్తూ ఓసారి అక్కడ దిగిపోమని నాకు మామయ్య ఆశీర్వచనాలు మిగిలేయి!'

'నాకేం తెల్సు? నేను నలుగురితో వెళ్ళేను, నలుగురితో వొచ్చేను.'

మొత్తంమీద అలా జరిపేశాడు పతంజలి, సంభాషణని, అసలు సంగతి దాటించేస్తూనూ.

● ● ●

రాత్రి చాలా సేపటిదాకా నిద్రపట్టలేదు, పతంజలికి. చిన్నప్పుడు—చిన్న మామయ్య అనకాపల్లిలో టీచరుగా ఉండేటప్పుడు—దాదాపు అందరూ పదిహేనేసి రోజులు కోసారి ఎక్కడో చోట కలుసుకుంటూ ఉండడం. అప్పటి ఆనందం, అవన్నీ జ్ఞాపకం వస్తున్నాయి అతనికి. ఆ రోజులే వేరు, ఆ సరదాలే వేరు. పెద్దవాళ్ళు ఏడిపిస్తూ ఉండడం, మీ రిద్దరూ ఇలా యిలా సమ డీ అని; తనూ పార్వతీ ఆజన్మ విరోధుల్లా నటిస్తూ ఉండడం, వాళ్ళందరి ఎదటానూ—మళ్ళీ యిప్పుడు వొకర్నొకరు చూసుకొని, యిష్టా

ఇష్టాల — ఇవాళ రాష్ట్రాలే — తెలుసుకోవాలి ఉపాయం చెప్పు మామయ్య ఉత్తరం రాసేడు! మొదలెట్టాడు. పుస్తకాలు చదివి ప్రేమ పెళ్ళాం ఉంటుంది, కాని ఎలాగ? ఇష్టపడు కదా, మామయ్య వైపు వస్తాడు! — కాని, ఎవరికేనా, తన కిలా పెళ్ళాలుండదు తెలిస్తే!

● ● ●

అష్టదిగ్బంధం! కష్టాలు కష్టమ్మీద! — ఎవరికో ఈ ఒరిగినాను మానేను! — సామ్యం చెప్పినట్టు అందిగాడు ఎలు విడిచిన మేనమామ కూతురైతే యింటి అసలు వేలు కూడా అద్దం లేని వాళ్ళకు! ముగ్గులు గిల్లి, నక్కిలించి, వెక్కిరించి పెటకారం చేస్తుంది! — కొంచెం నచ్చుగా, కొంచెం బెట్టుగా — అదే సంగతి! లేకపోతే పెళ్ళమిచ్చ బతకలేం.

● ● ●

మర్నాడు పొద్దున్న.

"కాఫీ పట్టుకొచ్చేనయ్యా మరిది! తలుపు తియ్యొచ్చాగా" అంది జానకమ్మ.

"అయ్యయ్యో, నేనే వొద్దనుగదా. పిలవలేకపోయేవా" అన్నాడు పతంజలి, గుబిలుమీంచి కాళ్ళు తీసేస్తూ.

"పొద్దున్నే లేస్తూనే మొహం కడుక్కుని బుద్ధిగా వంటింట్లో కొచ్చి కాఫీకోసం పీటేసుకూర్చునే పెద్దమనిషివి. ఇవాళెందుకో గదిలో తలుపు బిడాయించుకూచున్నావు. పిలుస్తే వస్తావో రావో అని నేనే పట్టుకొచ్చేను. ప్చ్! ఇంతకీ నీ తప్పేమీలేదు. అంతా ఆ ఉత్తరం మహిమ!"

పతంజలి మొహమాటంగా చెప్పాడు "హీహీ, అదికాదొదినా, కొంచెం బద్ధకంగా ఉండనూ"

"ఏం, పాపం, రాత్రంతా నిద్దర్లేదా యేమిటి?" అని యింకా చిలిపిగా నవ్వింది జానకమ్మ.

"ఛా ఛా—నిద్దర్లేకపోవడమేం—బండరాయిలా పడుకున్నాను!"

"ఏమో మరి! ఒంటిగంటదాకా నీ గదిలో లైటు వెలుగుతూ ఉంటే, లైటేసుకు నిద్దరపోతున్నాడే అన్నారు మీ అన్నయ్య. చెబుదామని గదిదాకా వొచ్చిందాన్ని కూడా, ఏమో, పాపం, నిద్దట్లోనే కలలు కంటున్నాడో, మేలుకొని కలలు కంటున్నాడో ఎందుకొచ్చిందని వెళిపోయానయ్యా."

"ఓహో అలా చెప్పూ!— ఇంతకీ నీకు నిద్దర పట్టలేదు! అదేమో నా కంటుగట్టాలని చూస్తున్నావన్నమాట!" పతంజలి బాణం వేసేడు.

"అవును మరి! యింట్లో చెట్టంత మరిది పెళ్ళి కాకుండా ఉండిపోతే నాకు నిద్దరెలా పడుతుంది!"

"పాపం నిజమే నీ ప్రమోషన్ ఆగిపోతుంది దీనివల్ల, ఆయనెవరో రాసినట్టు! తోటికోడలొస్తే నీకెంత గౌరవం!"

"మీ అన్నయ్య అమాయకులుగనక —నువ్వు ఇంట్లో కాలు పెట్టడమే ఆ ఉత్తరం చేతులో పెట్టేరు. నేనైతేనా, మంచి ప్రజెంటు తీసుకోకుండా యిద్దునా?"

"కాఫీ చల్లారిపోయిందొదినా."

"ఏమో. ఇంక ఇంతకంటె నా వల్లకాదు—పో, రాజమంద్రి. అక్కడ నీకెంత వేడిగా కావలిస్తే అంత వేడిగా యిచ్చేవాళ్ళున్నారు!"

'ఛీఛీ—అదేమిటొదినా, ప్రతిదానికీ అలా అంటావు!—నేనదో ఆ ధ్యాసలోనే పాతుకుపోయినట్టు!'

'ఏం, వెళ్ళవా, రాజమండ్రీ? చూస్తానుగా, ఈ కంటికీ ఈ రెప్పలు ఎంతదూరమో!'

'చూస్తావుగా—నే నింకా ఏం అనుకోలేదు ఆ మాట!—అలాంటప్పుడు ఎందుకెళ్ళాలి?'

'ఏ మాట, నువ్వనుకోలేదు?'

'అదే—వాళ్ళ సంబంధం మాట–'

'దానికీ దీనికీ సంబంధమేమిటి! — చుట్టపుచూపుగా వెళ్ళొచ్చుకద! — చూసొచ్చినంత మాత్రాన ఆ పిల్లనే చేసుకుంటావని—ఏదీ?'

'అది కరక్టేఅనుకో — అలాంటప్పుడు అసలే వెళ్ళకూడదు కద!'

• • •

పార్వతి చిన్నప్పుడు బొద్దుగా వుండేది. పరిగెత్తించి, అది పరుగెత్తలేకపోడం చూసి అందరం నవ్వుకొనేవాళ్ళం. బుజ బుజ లాడుతూ పార్వతి తొందరగా అడుగులేస్తూ పరుగెడుతున్నాననుకొనేది. చూడ్డానికెంతో నవ్వులాటగా వుండేది. మేడెక్కాలంటే పావుగంట పట్టేది. ఒరే, "దాన్నెత్తుకోగలవురా?" అన్నాడు వోసారి మామయ్య. "బాబోయ్, నే నెత్తుకోలేను" అంటే, "భరించేవాడే భర్తరా. ఎత్తుకోడం తరిఫీదవు; ఎందుకైనా మంచిది; లేకపోతే వొక్కసారి చాలాకష్టం అయిపోతుంది." అని యెగతాళిచేసేవాడు

అలాటిపార్వతి ఇప్పుడు సన్నంగా పొడుగ్గా బొద్దుగ్గా అయిపోయిందట. రామకృష్ణమూర్తి చెల్లెలు చెప్పిందిగా. స్కూల్లో పార్వతికి చాలా ప్రైజులొచ్చేయిట. వాళ్ళింటికి వేసి సారంగధరుడి పెట్టికి తీసికెళ్ళారుట. అవన్నీ చెప్పిందా పిల్ల. మరీ చలాకీగా ఉంటుందండీ; మా కందరికీ మీ పార్వతిని చూస్తే బలే ఈర్ష్య పుట్టిందండీ అని చెప్పింది. "తగ్గు తగ్గు; ఇంకా ఆ అమ్మాయి నీడ పొట్టితవలేదు!" అని రామకృష్ణమూర్తి అనేశాడు. భలేకోపం వొచ్చింది.

• • •

"ఏమోనయ్యా మరిదీ. నీ వరస నాకు నచ్చలేదు."

'ఏం చేస్తాం, పోనీ,'

"ఒంటిగంటదాకా ఎక్కడ తిరిగేవయ్యా. మీ అన్నయ్య నీ కోసం చూసి చూసి, షాపులో హనుమంతరావు ఒక్కడున్నాడని యిప్పుడే వెళ్ళేరు."

"ఎందుకు."

"ఎందుకో యేమిటి. మీ చిన మామయ్యకి ఉత్తరం రాయాలటగా, నీ ప్రయాణం గురించి"

"ఓస్, ఇదా ?"

"ఓస్, ఇదా. యేమిటి ?—నిన్నంతా తప్పించుకు తిరిగావు. ఇవాళ కూడా యిలా చేసేవు. మామయ్యకి ఉత్తరం రాయకుండా, అయింది కాదని యిదిపుతూ వెళ్ళేరు మీ అన్నయ్య."

"మామయ్య ఎడ్రస్ నాకు తెలుసులే ఒదినా. నే నైనా రాయొచ్చుగా."

'ఆ మాట నే నన్నాను. ఆయన నమ్మలేదు. ఇప్పటి వాళ్ళకి మనం చెప్పక్కర్లేదు; ఆ అబ్బాయి అప్పుడే మీ మామయ్యకో వాళ్ళ పార్వతికో ఉత్తరం రాసే ఉంటాడు—అని చెప్పినా—'

'ఛీ ఊరుకో ఒదినా, అవేమ్మాటలు?'

'మంచి పిల్లవాడు, మా మరిది!'

'అంతలా నవ్వక్కర్లేదు! ఇంతకీ నే వెళ్ళడం ఒకటి ఖాయమా అని!'

• • •

నిజంగా పార్వతికి ఉత్తరం రాస్తే?—ప్రియమైన పార్వతికి అని రాస్తానా?— ప్రేయసికి అని రాస్తానా?— మై డియర్ పారూ అని రాస్తే, పోనీ?— పెళ్ళి కాకముందు ఉత్తరాలేనా రాసుకోక పోతే యింకేం అనుబంధం, చప్పగా, సంసారంలాగ।

కాని హఠాత్తుగా ఇప్పుడే ఉత్తరం రాసేస్తే బావుండదు. వెకిలిగా నంగిరిగా ఉంటుంది. వాళ్ళకోసం పడిచస్తున్నా ననుకుంటారు. చూసేవా, మనం రమ్మని ఉత్తరం ముక్క రాసేమో లేదో ఈయన గారు పెళ్ళానికి ప్రేమ లేఖలు రాయడం మొదలెట్టాడని అంటారు

అక్కడికెళ్ళి—అనూపానూ చూసుకుని—అసలు పార్వతి ఉత్తరాలు రాస్తుందో లేదో. అది రాయడం నేర్చుకోకముందు మనం రాయ కూడదు. దానికి ఉత్తరం రావడమే విడ్డూరమేమో. వాళ్ళింట్లో—అలాంటప్పుడు మనం తొందరపడి ఓ ఉత్తరం రాస్తే అది ఇంట్లో వాళ్ళు ఓపెన్ చేసి నానా గందరగోళం చేస్తారేమో, వెధవ గోల.

• • •

రాత్రి భోజనాలదగ్గిర —

'నువ్వుకూడా వెళ్ళమ్మా, తమ్ముడితో కాస్త అన్నీ మాట్లాడుకోవచ్చునూ.' అన్నాడు జగన్నాధం.

'నే నెందుకురా. అయినా మాట్లాడ్డాని కేంవుంది. అన్నయ్య అయిదు వేలిస్తానన్నాడుగా. దానిమీద పట్టుబట్టలూ వెండిచెంబూ, కంచ, సైకిలూ వాచీ ఇలాటివన్నీ ఉండనే ఉంటాయి.' అన్నది తల్లి.

'అలూ లేదు, చూలూ లేదు. కొడుకుపేరు సోమలింగం' అందామనుకున్నాడు పతంజలి. కాని ఆ మాటకూడా దండగఅయిపోతుందన్నట్టుగా మౌనంగా కూచున్నాడు.

'కావాలంటే నీ పెళ్ళాన్ని వెళ్ళమను—'

'అదెందుకమ్మా, అదీ ఆ గూటి పక్షేకద! ఆ కూతలే కూస్తుంది.' అన్నాడు జగన్నాధం నవ్వుతూ జానకమ్మ వేపు చూస్తూ.

'నే వెళ్ళనుబాబూ. నాకెందుకొచ్చిన గొడవ.' అంది జానకమ్మ మురిపెంగా. 'ఇలాంటివి పెద్దవాళ్ళు చూసుకోవాలి.'

'వెళుదూ, పోనీ, ఓ వారం రోజులుండి వొద్దువుగాని. పుట్టింటారు కాకపోతేమటుకు అంతకు తక్కువవాళ్ళుకారు—' అన్నది తల్లి.

'దీన్నే అంటారు, తోచీతోచనమ్మ తోటికోడలు పుట్టింటి కెళ్ళిందని! జానకమ్మ నవ్వేసింది పకపకా.

'వారంరోజు లెందుకమ్మా. వెళ్ళి ఓపూట ఉంటారు మర్నాడు బండెక్కుతారు అసలే మామయ్య ముహూర్తాలకోసం తొందరపడుతూవుంటే మిమ్మల్నక్కడ కూచోనిస్తాదేమిటి!— ఇంతకీ వాడిష్టం — ఏంరా, ఏం మాట్లాడవు?'

పతంజలి పెసరట్టుముక్క నోట్లో పెట్టేసుకుని అందరి మొహాలూ చూస్తూ కూర్చున్నాడు. అదయిపోయాక మాట్లాడుతాడని చూసేరు. కాని ఎంతకీ పలకకుండా అలాగే పెట్టుకుని, ఆ తరవాత గ్లాసుడు మంచినీళ్ళు తాగి ఈలోపున ఇదంతా మరిచిపోయానన్నట్టుగా "కందిగుండ వేస్తావా ఒదినా." అన్నాడు.

"అడిగిందానికి సమాధానం చెప్పవేం." అంది తల్లి.

పతంజలి అన్నగారివంక చూస్తూ ఉండిపోయాడు.

"అలా మొండికెత్తికూచుంటే యెలాగరా?— ఏదో ఒకటి చెప్పు!"

"అలా మొండికెత్తి కూచుంటే యెలాగా అన్నది వ్యాపార రహస్యం లాంటిది. అది చెప్పేస్తే యెల్లాగా" అన్నట్టు మొహం పెట్టాడు పతంజలి.

"బాగుంది వరస!" అన్నది తల్లి కొంచెం చిరాకుపడి, కంది గుండ ఒడ్డిస్తూ.

"అదేమిటమ్మా—కొంచెం నెమ్మదిగా వెయ్యకూడదూ?— ఘాటుకి తుమ్ములొచ్చేస్తున్నాయి—హాచ్ఛ్!" పతంజలి తుమ్మేడు.

"ఏ వూళ్ళో వుట్టావ్!"

● ● ●

తను చాలా దురదృష్టవంతుడు. పార్వతివి ఒక్క ఫోటో అయినా లేదు! ఖర్మ కాకపోతే రమ్మని రాసిన మామయ్య ఒక లేటెస్ట్ ఫోటో పంపరాదూ? సంప్రదాయం వొప్పుకోదు— పైగా అంటారు, తెలిసిన పిల్లేగద, చిన్నప్పట్నుంచీ—అని! చిన్నప్పుడు తెలుసు. కాని, ఏదీ ఆ మనిషి ఎలా వుంటుందో జ్ఞాపకం రాదే! బొద్దుగా అంతలావు నుండేదల్లా రామకృష్ణమూర్తి చెల్లెలు చెప్పి

నట్టు వల్చుగా పొడుగ్గా అయిపోయిందంటే ఎలా మారిందో ఊహించుకోడం కష్టంగా ఉంది.

చిన్నప్పటిలాగే మొహమాటు పడుతుందో, పట్నాల పిల్లల్లా ఫ్రీగా మాట్లాడుతుందో. ఏమో!—

తను మాత్రం మాట్లాడించడానికి వెనకాడకూడదు. కొంచెం చనువు, కలుపుగోలుతనం నేర్పాలి. లేకపోతే బాగుండదు. ఎప్పుడు ముఖ్యం చూడ్రాదూ, అసహ్యంగా! మొగుడూ పెళ్ళాం మాట్లాడుకోరు. వాడికి రేజర్ కావాలంటే తమ్ముడు తెచ్చిస్తాడు; స్నానానికి నీళ్ళు వాళ్ళ మేనత్త సిద్ధం చేస్తుంది; కాఫీ కావాలంటే వాళ్ళ చెల్లెలు తెస్తుంది; తలుపుకొడితే వాళ్ళ నాన్న తీస్తాడు. మూడోనాటి సుప్రాత్రి వరకూ పెళ్ళాన్ని చూడనివ్వరు పలకరించనివ్వరు, వాళ్ళందరూ కలిసి అతన్ని. పాపం తనతో చెప్పుకొని ఏడిచేడు. మరీ చాలా దగ్గిర సంబంధంట. చిన్నప్పుడు తోట్లంట, కాలువ గట్లంటా పిచ్చుల నిడిగా తిరిగే వాళ్ళుట, ఇప్పుడేమో ఒకర్ని చూసేసరికి తుళ్ళి పడతారుట.

పార్వతి కెలాంటి పుస్తకాలంటే యిష్టమో. అసలు పుస్తకాలు చదువుతుందో చదవదో. ఒట్టి క్లాస్ పుస్తకాల పురుగేమో. వాళ్ళ నాన్న ఏమయ్యావో. మంచి డిసిప్లిన్లో పెట్టేసి ఉంటాడు. పుస్తకాలూ ఉండవు, బహుశా మాటలూ ఉండవేమో.

వీలయినన్ని ఫోటోలు తియ్యాలి; కొత్త కెమేరాతో.

● ● ●

‘బావా, చిన్నబాబూ. ఒక్కమాట

‘ఏమిటి; చెప్పమ్మా—’

‘మేం ఎవ్వరం రాం, నీతోటి. నువ్వొక్కడివే వెళ్ళి, ఈ తతంగం కాస్తా అయిందనిపించుకు రావాలి. తెలిసిందా ?’

"దూర్దాంతంగా అమ్మా."

"దూర్దాంతం అంటే కాదు. నే చెప్పినట్టు ... —... తల్రాత్రివేసి ఆశీర్వదించమని చూస్తున్నాడు మీ నాన్న."

"మావు మాటకేంగాని, మీరు చూస్తున్నారు ఏంటి?"

"—తరువాత. వాళ్ళు అనుకుంటున్నట్టే ... వాళ్ళతో ఏమీ అనకూడదు.—పిల్లని ... నేను చెప్పలేదా, అని తొందరపడతారు — ఏదో చెప్పి తప్పించుకు రావాలిగాని నీ ఉద్దేశం చెప్పకూడదు. తెలిసిందా."

"అప్పుడప్పుడే—... ఈ సొద! అలాగే చూలా... అన్నట్టు— నే వెళ్ళను మొర్రో అంటూ వుంటే యిదేమి టీగొడవ?"

"ఛా! వెళ్ళకపోవడ మేం రోగంరా, ?"

"రోగం కాదుమరి! సంవత్సరాని కోసారి ఉత్తరం రాస్తాడో గాయడో అయనగారు! నొచ్చెయ్యవలసిందీ అని అజ్ఞాపిస్తూ రాశాడెలాగయితేనేం, యిన్నాళ్ళకి! ఇవతలివాళ్ళు జోహార్లు చేస్తూ రాచకొలువుకి వెళ్ళినట్టు వెళ్ళిపోవాలి!—వాళ్ళ ఆఫీసులో గుమాస్తాకిచ్చినట్టు యిచ్చేడొక ఆర్డర్!—ఆఫీసరుగారు!"

"బాగానే ఉందిరా — అయితే చిన్నప్పట్నుంచీ అనుకుం టున్నదంతా—"

"... చిన్నప్పుడు లక్ష అనుకుంటాం—. వైట్‌హౌస్ కొనేసుకుని అందులో ఉండాలని అనుకొనేవాణ్ణి చిన్నప్పుడు. ఎవడేనా వింటే నవ్వుతాడమ్మా. చిన్నప్పు డనుకున్నాం కదా అని అ మంచీ చెడ్డా లెక్కలేదూ?—"

నట్లు పల్చగా పొడుగ్గా అయిపోయిందంటే ఎలా మారిందో వూహించుకోడం కష్టంగా ఉంది.

చిన్నప్పటిలాగే మొహమాట పడుతుందో, పార్వతి తనతో ఫ్రీగా మాట్లాడుతుందో. ఏమో!—

తను మాత్రం మాట్లాడించడానికి వెనకాడకూడదు. కొంచెం చనువు, కలుపుగోలుతనం నేర్వాలి. లేకపోతే బాగుండదు. సుబ్రమణ్యం చూడ్రాదూ, అసహ్యంగా! మొగుడూ పెళ్ళాం మాట్లాడు కోరు. వాడికి రేజర్ కావాలంటే తమ్ముడు తెచ్చిస్తాడు; స్నానానికి నీళ్ళు వాళ్ళ మేనత్త సిద్ధం చేస్తుంది; కాఫీ కావాలంటే వాళ్ళ చెల్లెలు తెస్తుంది; తలుపుకొడితే వాళ్ళ నాన్న తీస్తాడు. మూడో రోజు ముహూర్తం వరకూ పెళ్ళాన్ని చూడనివ్వరు పలకరించ నివ్వరు, వాళ్ళందరూ కలిసి అతన్ని. పాపం తనతో చెప్పుకొని ఏడిచాడు. మరీ చాలా దగ్గర సంబంధంట. చిన్నప్పుడు తోట్లొంట, కాలవ గట్లంటా పిచ్చుల నిడిగా తిరిగే వాళ్ళుట, ఇప్పుడేమో ఒకర్ని చూసుకొంటే తుళ్ళి పడతారుట.

పార్వతి కెలాటి పుస్తకాలంటే ఇష్టమో. అసలు పుస్తకాలు చదువుతుందో చదవదో. ఒట్టి క్లాస్ పుస్తకాల పురుగేమో. వాళ్ళ నాన్న డియ్యావో. మంచి డిసిప్లిన్‌లో పెట్టేసివుంటాడు. పుస్తకాలూ ఉండవు, బహుశా మాటలూ ఉండవేమో!

వీలయినన్ని ఫోటోలు తియ్యాలి; కొత్త కెమేరాతో.

● ● ●

'బాబూ, చిన్నబాబూ, ఒక్కమాట.

'ఏమిటి; చెప్పమ్మా—'

'మేం ఎవ్వరం రాం, నీతోటి. నువ్వొక్కడివే వెళ్ళి, ఈ తతంగం కాస్తా అయిందనిపించుకు రావాలి. తెలిసిందా ?'

"చూద్దాంలే అమ్మా."

'చూద్దాం అంటేకాదు. నే చెప్పినట్టు ఓ సారి మిమ్మల్ని — మిమ్మల్ని తుర్రాణ్ణిచేసి అడిద్దామని చూస్తున్నాడు మీ మామ.'

"మామ మాటకేంగాని, మీరు చూస్తున్నారు ముందు."

"—తరవాత. వాళ్ళు అనుకుంటున్నట్టే ఆగస్తా ఔనాలి. వాళ్ళతో ఏమీ అనకూడదు.—పిల్లని చూసేవ్వకనా, ఎలాగున్నది నీకు నచ్చిందా, అని తొందర పెడతారు — ఏదో చెప్పి తప్పించుకు రావాలిగాని నీ ఉద్దేశం చెప్పకూడదు. తెలిసిందా."

"అమ్మమ్మ—ఏమిటమ్మా ఈ సొద! అలూ లేదు, చూలూ లేదు అన్నట్టు— నే వెళ్ళను మొర్రో అంటూ వుంటే యిదేమి టీగోడవ ?"

"ఛా ! వెళ్ళకపోవడ మేం రోగంరా, ?"

"రోగం కాదుమరి ! సంవత్సరాని కోసారి ఉత్తరం రాస్తారో రాయరో ఆయనగారు ! నోచ్చెయ్యవలసింది అని ఆజ్ఞాపిస్తూ తాకాడెలాగయితేనేం, యిన్నాళ్ళకి ! ఇవతలివాళ్ళు జోహార్లు చేస్తూ రాచకొలువుకి వెళ్ళినట్టు వెళ్ళిపోవాలి !—వాళ్ళ ఆఫీసులో గుమాస్తాకిచ్చినట్టు యిచ్చేడొక ఆర్డర్ !—ఆఫీసరుగారు !"

"బాగానేఉందిరా — అయితే చిన్నప్పట్నుంచీ అనుకుంటున్నదంతా—"

"దానికేం చిన్నప్పుడు లక్ష అనుకుంటాం—. లైటుహౌస్ కొనేసుకుని అందులో ఉందామని అనుకొనేవాణ్ణి చిన్నప్పుడు. ఎవడేనా వింటే నవ్వుతాడమ్మా. చిన్నప్పు డనుకున్నాం కదా అని ఆ మంచీ చెడ్డా లెక్కలేదూ ?—"

"అయితే నిజంగానే వెళ్ళిపోతున్నావా ?"

"ఎవడు వెళ్తాడు పో అమ్మా"

● ● ●

మరేం ఫరవాలేదు. ఇలాంటివి చాలా చూసేం. మామయ్య బుధవారం మెయిలుకి రమ్మని ముహూర్తం పెట్టి రాసేడుకద! మంగళారం రాత్రి వరకూ తను ఎంతలేసి మాటలన్నా ఫరవాలేదు. అవన్నీ రికార్డులో కెక్కవు. మంగళారం రాత్రి పదిగంటలకి ఏడు కాబోయే టప్పుడు పెద్ద నిట్టూర్పు విడిచి, "సరే–మరి మీరంతా యింతలా యిదవుతున్నారు గనక రేపు వెళతాన్లెండి." అనేసి గదిలో కెళ్ళి పడుకోడమే, ఆ దృశ్యం చాలు. ఎవరూ ఏమీ అనుకోరు – పైగా కుర్రాడు చాలా పెద్ద సంఘర్షణపొంది ఆఖరికి సంప్రదాయం, తల్లి మాట, మేనమామమాటా శిరసావహించేడు, అని మెచ్చుకుంటారు కూడాను.

ఇదివర కెన్నిసార్లు ఇలా అవలేదుగనక!–

● ● ●

బట్టలుకొని తీసికెళ్తే బాగానే ఉంటుంది. పార్వతి కే కలర్సు యిష్టమో. దాని వొంటికి కాఫీకలర్ జాకెట్టూ, బ్లూకలర్ పరికిణీ బావున్నాయంది, రామక్రిష్ణమూర్తి చెల్లెలు. ఆ పిల్ల కనపిస్తే బాగన్ను, వొంటి రంగూ, ఒడ్డూ పొడుగూ మరోసారి కనుక్కో డానికి వీలుగా ఉండును. సరిగ్గా సమయానికి ఎక్కడికో ఊరు వెళ్ళిందిట. పైగా ఆ రామకృష్ణమూర్తొకడూ. మీ చెల్లి కనిపించదేంరా, అంటే బ్లంట్ గా మా చెల్లితో నీకేం పనోయ్ అని మొహంమీద వుమ్మేసినట్టు చెప్పేడు.

ఆ మాట కొస్తే బట్టలు రాజమండ్రిలో కొనివ్వకూడదా ఏమిటి? దగ్గిరుండి సెలక్షన్ చేసుకుంటుంది. ఇద్దరం కలిసి వెళ్ళి—

"ఊహూ. ఇక్కణ్ణుంచి పట్టుకెళ్ళిన దర్జా రాదు, అక్కడ కొంటేను—ఇక్కడే కొని తీసుకెళ్ళాల.

• • •

"కెమేరా కొన్నాను చూసేవా, వదినా?"

"బావుంది. దీంతో మీ కాబోయే ఆవిడకి రకరకాల ఫోటోలు తీసి పట్రా. మేమంతా చూస్తాం."

"ఛీ—అదేమిటొదినా, ఎప్పుడూ ఆ గొడవేనా."

"అవునుమరి. మనిషిని చూపెట్టకుండా ఉన్నావు. ఫొటో యేనా చూసి ఇదవుదామని—"

"అంతగా చూడాలనుంటే వెళ్ళి చూసిరా."

"అంత అదృష్టంవుంటే యెప్పుడో వెళ్ళేదాన్ని. కాని ఆ మహానుభావుడు నిన్నే స్వయంగా రమ్మని రాసేడుగాని మా వూసెత్తేడా?"

"ఏం ఫరవాలేదు; నేను వెళ్ళమంటున్నానుగా."

"తీరా వొకవేళ మాకు నచ్చిందన్నా అనక నచ్చవలసింది నీకు కద. నువ్వు నాకు నచ్చలేదు, నే చేసుకోనంటే అదో అప్రదిష్ఠ కూడానూ."

"ఇప్పుడు మాత్రం నే చేసుకుంటానని ఉబలాటపడిపోతున్నానంటావా ?"

"—ఏమో—కాని ఇలా మొహమాటపడి, బెట్టుసరి చేస్తూ కూచుంటే పుణ్యకాలం కాస్తా మించిపోయి ఆ పిల్లకి మరో సంబంధం చూసుకుంటారేమో."

"పోతేపోనీ. దీని బాబులాటిది మరోత్తి. నాకు పెళ్ళి కాదాయింక ? ఇంత అప్సరసా భూలోకరంభా మళ్ళీ దొరకదా ?"

"అపలింతకీ ఏమిటి, నీకీ మొండిపట్టు ? రాళ్ళు మొయ్యాలా బళ్ళు లాగాలా ? లక్షణంగా అమ్మాయిని మూద్దుగాని రమ్మని రాసిన మామగారికి ఉత్తరం ముక్కైనా రాయకుండా, రాయనియ్యకుండా, ఎందుకిలా చేస్తున్నావ్ ?"

"నా యిష్టం; ఇది నా స్వంత విషయం !"

"కాదన్న వాళ్ళెవరూ లేరు. నీ యిష్టం యిదీ అని విడమర్చి చెప్పరాదా ?"

"—విడమర్చి చెప్పడాని కేముందీ ? — నా కివ్వణ్ణుంచీ తొందర్లేదు."

"పోనీ—ఓసారి చూపులైపోయాక, ఓ మాట అనుకున్నాక, పెళ్ళి తరవాతే చేసుకోవచ్చు గద !"

"అదంతా అనవసరం. అసలు పెళ్ళే అక్కర్లేందానికి చూపులూ ఒప్పుకోడాలూ యెందుకు ?—ఎప్పుడు పెళ్ళి కావాలనుకుంటే అప్పుడే చూసుకోకూడదూ !—అదంతా యిప్పుడెందుకు గాని—ఏమిటి, ప్రస్తుతం చెప్పు—"

"చెప్పడానికి నాకేం వుంటాయి—ఏదో, లోకాభి రామా యణం. నువ్వు చెబుతున్నావు, నే వింటున్నాను—'

'అంతేనా—ఏదో రాయబారాని కొచ్చినట్టు ఒస్తేనూ. నీ చేత అడిగించమదామని చూస్తున్నారు అమ్మా అన్నయ్యా, నాకు తెలుసులే—'

"అలాగా. నాకు తెలీదే."

"తెలుస్తుంది తెలుస్తుంది!—అప్పుడుమాత్రం నువ్వు మళ్ళీ నీమీద నిష్ఠూరం వుంచుకోక—నే నీ పెళ్ళిచూపులకి వెళ్ళడం గురించి ఖచ్చితంగా నీతో చెప్పిన సంగతి చెప్పు—!'

• • •

మంగళవారం మధ్యాహ్నం పతంజలి భోజనానికింటికెళ్ళే సరికి వాళ్ళందరూ కూచుని తినేస్తున్నారు. చప్పుడు చెయ్యకుండా వాళ్ళమాటలు వినడానికి దాక్కున్నాడు పతంజలి. సంభాషణ తనగురించే.

"ఏమో – మనకెందుకు – వాడికిష్టం లేదుట – రానన్నాడు, అని రాసిపడేశాను. ఉత్తరం. రేపటిబండిలో మనిషీ వెళ్ళక, టపాలో ఉత్తరం వెళ్ళక, మామయ్య ఏమనుకుంటాడు చెప్పు!" అన్నగా రన్నాడు.

"అయితే నిజంగా వాడికిష్టంలేదంటావుట్రా?" అన్నది తల్లి,

'ఇష్టంవున్నట్టుం కనిపించలేదండీ. నేనూ బెట్టుఅనుకొని రక రకాలుగా అడిగేను. అతను నా దగ్గిర దాచడత్తయ్యా. నల్ల మేకని బలియిచ్చినాసరే ఆ పిల్లే నా కొద్దని అంటూవుంటే !—ఈ మాట మీతో చెప్పమన్నాడు కూడానూ.'